ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 12 -12-2024

జనరల్

1

# 'మహా' కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఫిక్స్...

- మోదీతో ఫడ్నవిస్ భేటీ

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 11:** మహారాష్ట్ర కేబినెట్ విస్తరణకు సమయం దగ్గర పడింది. డిసెంబర్ 14న (శనివారం) మంత్రివర్గ విస్తరణ ఉంటుందని బీజేపీ సీనియర్ నేత వెల్లడించారు. ఇదిలా ఉంటే మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలిసారి దేవేంద్ర ఫడ్నవిస్ హస్తినకు వెళ్లారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధాని ప్రధాని మోదీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. అలాగే ..రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్‌లను కూడా కలవనున్నారు.





మేకల్ బండ శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో వింత ఘటన.. నేలపై అమ్మవారి పాద ముద్ర ప్రత్యక్షం..


2లో



భర్త అప్పు తీర్చేందుకు నెల రోజుల బిడ్డను అమ్మేసిన తల్లి.. ఎక్కడంటే?..

3లో

పూటుగ తాగిండు.. నాగుపాముతోనే ఆడుకున్నడు.. సీన్ కట్ చేస్తే..?



3లో

వినూత్న నిరసన.. రాజ్‌నాథ్ సింగ్‌కు గులాబీ, జాతీయ జెండా ఇచ్చిన రాహుల్ గాంధీ..



3లో

# మళ్లీ యాక్షన్‌లోకి హైడ్రా.. ఆ ఏరియాపైనే ఫోకస్..

## సర్వే పూర్తి, బుల్డోజర్లు రావటమే తరువాయి..!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 11 :** హైదరాబాద్ నగర పరిధిలోని చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ భూములను పరిరక్షించటమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన హైడ్రా.. మరోసారి యాక్షన్‌లోకి దిగేందుకు సిద్ధమైంది. ఇప్పటికే.. ఆక్రమణకు గురైన చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల్లో నిర్మించిన కట్టడాలపైకి బుల్డోజర్లు ప్రయోగించి.. నేలమట్టం చేసిన సంగతి తెలిసిందే. కాగా.. మధ్యలో సామాన్యులు, ప్రతిపక్షాల నుంచి వచ్చిన వ్యతిరేకత వల్లో.. న్యాయస్థానం నుంచి వచ్చి ఆదేశాల కారణంగానో కాస్తా సైలెంట్ అయిన హైడ్రా మరోసారి రంగంలోకి దిగింది.

ఇటీవలే.. హైడ్రాకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీగా నిధులు కూడా కేటాయించటంతో.. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఈసారి మరింత కట్టుదిట్టంగానే హైడ్రా యాక్షన్‌లోకి దిగుతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా.. హైదరాబాద్‌లోని చెరువుల కబ్జాలపై స్పెషల్ ఫోకస్ పెట్టిన హైడ్రాకు వరుస ఫిర్యాదులు వస్తున్నాయి. ఇందులో భాగంగానే.. రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ కుంట్లూర్ పెద్ద చెరువు కబ్జాకు గురైందని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో.. రంగంలోకి దిగిన హైడ్రా యాక్షన్ షురూ చేసింది. కుంట్లూరుకు చెందిన కొందరు చెరువును కబ్జా చేసి రోడ్డు వేశారని ఆరోపిస్తున్నారు. ఇందులో స్థానిక ప్రజాప్రతినిధుల హస్తం కూడా ఉందని స్థానికులు ఆరోపిస్తుండటంతో.. హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. భారీ బందోబస్తు నడుమ.. కుంట్లూర్ పెద్దచెరువును సర్వే చేశారు. చెరువు కబ్జా అయినట్టు తేలితే.. బుల్డోజర్లను కూడా రంగంలోకి దింపేందుకు అధికారులు రెడీగా ఉన్నట్టు తెలుస్తోంది.



# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

- పాఠ్య పుస్తకాల్లో జయజయహే తెలంగాణ గేయం, తెలంగాణ తల్లి ఫోటో
- వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 11:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. పదేళ్ల తర్వాత ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంది. అధికారంలోకి రాగానే.. తమదైన మార్క్‌తో సీఎం రేవంత్ పాలన సాగిస్తున్నారు. పాలనతో పాటుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని సైతం మార్చింది. రాష్ట్ర గీతమైన జయజయహే తెలంగాణను ప్రత్యేకంగా స్వరపరిచారు. ఇక తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. గతంలో ఉన్న విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహం కాదని చెబుతూ.. ఈనెల 9న సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి కొత్త విగ్రహాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. తాజాగా.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగామ రాష్ట్ర గీతం 'జయజయహే

మిగతా 2లో



# ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 11:** బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు సీఎం రేవంత్ రెడ్డి రాజస్థాన్ లోని జైపూర్ వెళ్లారు. జైపూర్ ఎయిర్పోర్టుకు చేరుకున్న రేవంత్ రెడ్డికి రాజస్థాన్ పీసీసీ అధ్యక్షుడు గోవింద్ సింగ్, సీఎల్పీ నేత తికారం జల్లి, ఎమ్మెల్యే అమిత్ చరణ్ తడితరులు స్వాగతం పలికారు. కాగా బుధవారం సాయంత్రం వివాహ కార్యక్రమానికి హాజరైన రేవంత్ రెడ్డి అక్కడి నుంచి ఢిల్లీ వెళ్లారు . నేడు, రేపు, ఎల్లుండి ఏఐసీసీ పెద్దలతో కలిసి మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించనున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు నేతలు ఉండనున్నారు.

# కేటీఆర్ మాటలు అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు: ఉత్తమ్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 11:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలను అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ తరగతులను బీఆర్ఎస్ బాయ్ కాట్ చేయడం సరికాదన్నారు.

అన్నింటికి రాజకీయ రంగు పులమడం మంచిది కాదని దుయ్యబట్టారు. బుధవారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ తరగతుల సందర్భంగా ఓ మీడియా చానల్ తో మాట్లాడిన ఉత్తమ్.. రాజీవ్ గాంధీ, తెలంగాణ తల్లి విగ్రహం తొలిగించే అవకాశం బీఆర్ఎస్‌కు

మిగతా 2లో

# కేటీఆర్‌కి స్పీకర్ గడ్డం ప్రసాద్ కౌంటర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 11:** స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఎమ్మెల్యేల ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ను బహిష్కరిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఖండించారు. స్పీకర్ సభలో సభ్యులందరికి చెందిన వాడని, ప్రతిపక్షాలు కూడా నేను స్పీకర్ గా ఎన్నికవ్వడానికి సహకరించారన్న సంగతి మరువరాదని గడ్డం ప్రసాద్ వ్యాఖ్యానించారు. నేను ఏక పక్షంగా వ్యవహరిస్తున్నానంటూ కేటీఆర్ మాట్లాడటం సీనియర్ శాసన సభ్యుడిగా

మిగతా 2లో

# ఢిల్లీకి అందే మూటల మీద ఉన్న శ్రద్ధ.. మీరిచ్చిన మాట మీద లేదా..



## రాహుల్‌గాంధీని నిలదీసిన కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 11:** చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్

మిగతా 2లో

# రాజ్యసభలో ఛైర్మన్ అవిశ్వాస నోటీసుపై లొల్లి లొల్లి.. ఇయ్యాల్టికి వాయిదా



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 11:** రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధంఖర్ పై అవిశ్వాస తీర్మానం గురించి పార్లమెంటు లో రగడ జరిగింది. అధికార, ప్రతిపక్ష ఎంపీల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో బుధవారం రాజ్యసభ ప్రారంభం అయిన వెంటనే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది.

ఆ తర్వాత తిరిగి ప్రారంభమైన ప్పటికీ ఎంపీలు శాంతిచకపోవడంతో రాజ్యసభ గురువారానికి

మిగతా 2లో

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ


ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## అది ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం..

# సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత విమర్శ



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 11: జగిత్యాల జిల్లా సారంగాపూర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారనే వార్త ఆందోళన కలిగిస్తోందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రతి రోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఆసుపత్రల పాలవ్వడంతో, సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో వారి పిల్లల క్షేమం పట్ల భయాందోళన నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనంగా మారిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. విద్యా శాఖ మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, ఏడాది కాలంలో ఒక్కసారి కూడా సంక్షేమ పాఠశాలలకు వెళ్లి అక్కడి పరిస్థితులను, విద్యార్థుల సమస్యలను తెలుసుకోలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సంక్షేమ పాఠశాలలను సందర్శించాలని.. వాటి పరిస్థితులపై సమీక్ష చేసి ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కాగా..జగిత్యాల జిల్లా సారంగపూర్‌లోని కస్తూర్బా బాలికల పాఠశాలలో బుధవారం ఉదయం ఆరుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యానికి గురైన విద్యార్థినులను వెంటనే జగిత్యాల జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థినుల పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలుస్తోంది.



# హార్డ్ వర్క్ కాదు స్మార్ట్ వర్క్ చేయండి..

## - కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు..





ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 11: గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, బియ్యం మాఫియా పెరిగిపోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇకపై ఏ జిల్లాలో అయినా బియ్యం, గంజాయ్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలకు.. సీఎం చంద్రబాబు ఆదేశించారు.. గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని.. ఇందుకోసం ప్రతి ఒక్క అధికారి సీరియస్ గా పని చేయాలని చంద్రబాబు సూచించారు.. రెండు రోజులపాటు నిర్వహించే కలెక్టర్లు, ఎస్పీల సదస్సును బుధవారం సీఎం చంద్రబాబు ప్రారంభించారు. కొన్ని సూచనలు.. ఇంకొన్ని సలహాలు.. మరికొన్ని బాధ్యతలు గుర్తుచేస్తూ కలెక్టర్లతో మొదటిరోజు భేటీ కొనసాగింది. హార్డ్ వర్క్ కాదూ.. స్మార్ట్‌గా దూసుకుపోవాలని ప్రధానంగా కలెక్టర్లకు సూచించారు సీఎం చంద్రబాబు.. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీ పడినట్టే.. అభివృద్ధిలో జిల్లాల కలెక్టర్లు పోటీపడాలన్నారు. అభివృద్ధితో సంపద వస్తుందని.. అదే సంపదతో అభివృద్ధి సాధ్యమవుతుదన్నారు. ప్రతి సంక్షోభంలోనూ అవకాశాలుంటాయని.. వాటిని వెతుక్కోవడమే నాయకత్వమన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలు, విజన్ 2047పై కలెక్టర్లు, ఎస్పీలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.విజన్-2047 సాధన కోసం 20కి పైగా పాలసీలు తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఈ విజన్ అమలు కావాలన్నారు. 20లక్షల మందికి ఉద్యోగాలివ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మరోవైపు జిల్లాల్లో రేషన్, గంజాయి, డ్రగ్స్ మాఫియాను కూకటి వేళ్లతో పెకిలించాలని కలెక్టర్లను ఆదేశించారు చంద్రబాబు. 2027కల్లా పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఇటీవల ఐటీ మంత్రి అమెరికా పర్యటన సందర్భంగా విశాఖలో గూగుల్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిందని.. దీంతో ఉద్యోగ అవకాశాలు భారీగా పెరుగుతాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

తెలంగాణ', తెలంగాణ తల్లి ఫొటోను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఒకటో తరగతి నుంచి పదో తరగతి టెక్ట్స్ బుక్స్‌లో వీటిని ముద్రించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో ఉన్న ప్రతిజతో పాటు జాతీయ గీతం, జాతీయ గేయం ఉండగా.. వాటితో పాటు తెలంగాణ రాష్ట్ర గీతం అందుబాటులోకి రానుంది. అలాగే తెలంగాణ తల్లి ఫోటోను కూడా ముద్రించనున్నారు. ఇక 2026-27 విద్యా సంవత్సరం కొత్త సిలబస్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి కీలక ప్రకటన చేశారు.ఇక తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి తెలుగులో ఉత్తర్వులు జారీ చేశారు. 'బంగారు అంచు కలిగిన ఆకుపచ్చ చీరను ధరించి, ప్రశాంతమైన నడవడికతో సంప్రదాయ మహిళా మూర్తిగా ఉన్న ఈ విగ్రహం నేడు తెలంగాణ తల్లి విగ్రహంగా ఆమోదం పొందింది. ఇక నుంచి తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలను ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రం, జిల్లా, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలి' అని జీవోలో పేర్కొంది. తెలంగాణ తల్లి బొమ్మను, రూపురేఖలను వక్రీకరించడం, మరో విధంగా చూపించడం నిషేధమని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి చిత్రాన్ని బహిరంగంగా లేదా సోషల్ మీడియాలో మాటలతో లేదా చర్యల ద్వారా అగౌరవపరచడం, కాల్చడం, అవహేళన చేయడం, నాశనం చేయడం, అవమానించడం, కించపరచడం నేరమని జీవోలో వెల్లడించిన విషయం తెలిసిందే....

## కేటీఆర్ మాటలు అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు: ఉత్తమ్

రాదన్నారు. ఈ రాష్ట్రంలో మరో పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్, అసెంబ్లీ, కౌన్సిల్ ప్రజాస్వామ్యానికి దేవాలయాల వంటివని నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఒక పద్ధతి ప్రకారం ప్రవర్తించాలన్నారు. రానురాను

ఈ వ్యవస్థల పట్ల గౌరవం తగ్గుతున్నదని సభ్యులు హాజరు, సభలు సాగుతున్న రోజులు తగ్గుతున్నాయని ఇది మంచి పరిణామం కాదన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఇంత స్థాయిలో మిగిలింది మన దేశంలోనేనని దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## కేటీఆర్‌కి స్పీకర్ గడ్డం ప్రసాద్ కౌంటర్

ఆయన విజ్ఞతకు, వ్యక్తిత్వానికి తగదన్నారు.బీఆర్ఎస్ వాళ్లు ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్న నైరాశ్యంలో నాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఓడిపోయినా ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలో వ్యవహరిస్తున్నారని చురకలంటించారు. సభలో అధికార పార్టీ ఎన్ని అవకాశాలు ఇచ్చినా ప్రతిపక్షం సద్వినియోగం చేసుకోవడం లేదన్నారు.

# ఓటమిపై మరోసారి జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు.. ఇన్నిచేసినా ఎందుకు ఓడిపోయాం..?



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 11: గత ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఓడిపోయింది అంటూ మరోసారి ప్రశ్నించారు ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో బుధవారం సమావేశమైన ఆయన.. ఈ సందర్భంగా పలు అంశాలపై స్పందించారు.. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ఎప్పుడూ చూడని వ్యతిరేకత కూటమి ప్రభుత్వం పట్ల కనిపిస్తోందన్నారు. మన ప్రభుత్వంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చాం.. ఎన్నికల మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేసి మన చరిత్రను మార్చాం.. బడ్జెట్ సమయంలోనే సంక్షేమ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టాం.. అంత గొప్పగా మనం పాలన అందించాం.. లంచాలు లేకుండా ప్రభుత్వ పథకాలు ఇచ్చే పరిస్థితులను తీసుకొచ్చాం.. వివక్ష లేకుండా అందిచగలడం సాధ్యమే అని చూపించాం.. మన పాలనలో స్కూళ్లు మారాయి.. ప్రభుత్వ స్కూళ్లతో ప్రైవేటు స్కూళ్లు పోటీపడే పరిస్థితిని తీసుకు వచ్చాం.. వైద్యరంగంలోకూడా గొప్ప మార్పులు తీసుకువచ్చాం.. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను తీసువచ్చాం.. ఆర్బీకేల ద్వారా ప్రతి రైతుకూ మద్దతు ధర అందించాం.. అవినీతి లేని పాలనను అందించాం.. ఇన్నిచేసినా మనం ఓటమి పాలయ్యాం.. ఎందువల్ల అని ప్రశ్నించారు జగన్.. అయితే, ఈ సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు ఈవీఎం.. ఈవీఎం అంటూ బదులిచ్చారు..

## ఢిల్లీకి అందే మూటల మీద ఉన్న శ్రద్ధ.. మీరిచ్చిన మాట మీద లేదా..

ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు.

# ఇరవై ఏళ్ల నుండి కొనసాగుతున్న అక్రమ సంబంధం.. కట్ చేస్తే.. పొలంలోకి రమ్మని..

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 11: ఆమె పేరు రమాదేవి.. సత్తెనపల్లి రంగా కాలనీలో నివాసం ఉండే రమాదేవికి వివాహమైంది.. ఇద్దరు పిల్లలున్నారు. అయితే రాజుపాలెం మండలం కొత్తూరుకు చెందిన వెంకట్రావుతో రమాదేవికి వివాహేతర సంబంధం ఉంది. వెంకట్రావుకి వివాహమై ఇద్దరూ పిల్లలున్నారు. రమాదేవి, వెంకట్రావులకు పెళ్లై పిల్లలున్నా వీరిద్దరి మధ్య గుట్టు చప్పుడు కాకుండా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. దాదాపు ఇరవై ఏళ్ల నుండి వీరిద్దరి మధ్య రిలేషన్ కొనసాగుతుంది. ఈ క్రమంలోనే రమాదేవి తన బంగారాన్ని వెంకట్రావు చేత బ్యాంక్‌లో తాకట్టు పెట్టించింది. అయితే ఇద్దరూ మధ్య ఎటువంటి పొరపొచ్చాలు లేకపోవడంతో అంతా సవ్యంగానే సాగుతోంది. అయితే ఈ మధ్య కాలంలో రమాదేవి సోదరి చనిపోవటం ఇద్దరి మధ్య తగువుకు కారణమైంది. రమాదేవి సోదరి రంగాకాలనీలోనే ఉంటుంది. పక్షవాతంతో మంచం పట్టిన రమాదేవి సోదరి ఈ మధ్య కాలంలో చనిపోయింది. అయితే రమాదేవి సోదరి భర్తతో చనువుగా ఉంటున్నట్లు పుకార్లు వచ్చాయి. అవి వెంకట్రావు దృష్టికి వెళ్లాయి. అయితే మొదట్లో వాటిని కొట్టి పారేసిన వెంకట్రావు.. తర్వాత జరిగిన ఘటనలతో అనుమానం పెంచుకున్నాడు. రమాదేవి తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించుకొని రమ్మని ఈ మధ్య కాలంలో తరుచూ చెబుతూ వస్తుంది. మరోవైపు మన మధ్య ఉన్న సంబంధాన్ని ఇక కొనసాగించవద్దని చెప్పింది. దీంతో వెంకట్రావు రమాదేవి ఉద్దేశపూర్వకంగానే తనను దూరం పెట్టే ప్రయత్నం చేస్తోందని భావించాడు.బంగారాన్ని విడిపించుకురావాలని పదే పదే అడగటంతో ఈ అనుమానం మరింత బలపడింది. ఈ విషయాన్నే సాకుగా తీసుకున్న వెంకట్రావు రాజుపాలెం రావాలని రమాదేవికి చెప్పాడు. రమాదేవి రాజుపాలెం వచ్చిన తర్వాత ఇద్దరూ కలిసి అచ్చంపేట రోడ్డులోని గండ్లూరు అడ్డరోడ్డులో ఉన్న పొలాల వద్దకు చేరుకున్నారు. మద్యం సేవిస్తూ వెంకట్రావు రమాదేవికి నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు. అయితే ఆమె మాత్రం బంగారాన్ని విడిపించి ఇక నుండి దూరంగా ఉండాలనే పట్టుబట్టింది. దీంతో కోపాన్ని అణుచుకోలేని వెంకట్రావు ఆమె గొంతు నులిమి చంపేశాడు. ఆ తర్వాత వెంకట్రావు వెళ్లి పోలీసులకు లొంగిపోయాడు. మరోవైపు రమాదేవి ఇంటికి




రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులకు రమాదేవి మృతదేహం ఉన్న చోటు గురించి తెలిసింది. వెంకట్రావు తానే చంపానని చెప్పడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాజ్యసభలో ఛైర్మన్ అవిశ్వాస నోటీసుపై లొల్లి లొల్లి.. ఇయ్యాల్టికి వాయిదా


వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు. కాగా.. రాజ్యసభ ప్రారంభమైన వెంటనే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు,. జార్జ్ సోరోస్ అంశాన్ని లేవనెత్తారు. కాంగ్రెస్, జార్జ్ సోరోస్ మధ్య సంబంధం ఏంటో తేల్చాలని ఫైర్ అయ్యారు. దేశ ప్రజలకు కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో, ప్రతిపక్షాలు నిరసన చేపట్టాయి. జగదీప్ ధంఖర్‌ను తొలగించాలని కోరుతూ అవిశ్వాస తీర్మానం నోటీసుపై చర్చ జరపాలని విపక్షాలు నినాదాలు చేశాయి.

## నేటి నుంచి సచివాలయంలో 'ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్' అమలు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 11: నేటి నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయంలో పని చేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఈ అటెండెన్స్ వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఔట్ సోర్సింగ్, సచివాలయం హెడ్ నుంచి వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికి వర్తించనున్నట్లు పేర్కొన్నారు.

## మేకల్ బండ శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో వింత ఘటన.. నేలపై అమ్మవారి పాద ముద్ర ప్రత్యక్షం



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 11: పాతబస్తీ మేకల్ బండ శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో వింత ఘటన చోటు చేసుకుంది. శ్రీ నల్లపోచమ్మ దేవాలయం ఆవరణలో మంగళవారం రాత్రి నేల మీద పసుపు పై ఒక పాద ముద్ర ప్రత్యక్షమయ్యింది. స్వామి పూజ చేసుకుని దేవాలయంలోని సన్నిధానానికి రాత్రి 11.32గంటలకు చేరుకున్న బాలకృష్ణ అనే యువకుడు మొట్ట మొదట అక్కడ అమ్మవారి పాద ముద్ర ఉన్నట్లు గుర్తించాడు. ఒకే కాళు కు సంబంధించిన పాద ముద్ర మాత్రమే స్పష్టంగా ఉండడంతో వెంటనే బాలకృష్ణ ఆలయ కమిటీ అధ్యక్షులు పొన్న వెంకటరమణతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులకు తెలిపారు. ఆలయంలోకి చేరుకున్న పొన్న వెంకటరమణతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు అమ్మవారి పాదం, కాలి వేళ్లకు గోళ్ళు కూడా స్పష్టంగా కనిపించడంతో ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. అమ్మవారు బాలిక రూపంలో ఆలయం చుట్టూరా తిరిగి ఉండవచ్చని పాద ముద్ర పడ్డ చోట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విషయం కాస్త బుధవారం ఉదయం దావానాంలా వ్యాపించడంతో పెద్ద ఎత్తున భక్తులు అక్కడికి చేరుకుని సాక పెట్టడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్న వెంకట రమణ మాట్లాడుతూ మేకల్ బండ శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి 500 ఏళ్ల ఘన చరిత్ర కలిగి ఉందని, శ్రీ చక్రం ఆకారంలో ఆలయ గోపురం ఉంటుందన్నారు. గత బోనాలకన్నా మునుపు సుభాష్ అనే భక్తునికి అమ్మవారు కలలో ప్రత్యక్షమయి బంగారు చీర చేయించాలని చెప్పిందన్నారు. అదే ప్రకారం సుభాష్‌అనే వ్యక్తి బోనాల సమయంలో బంగారు చీరను ప్రత్యేకంగా తయారు చేయించి, బహూకరించారన్నారు. బంగారు చీర చేయించన సందర్భంగా అమ్మవారు సంతోషంగా ఆలయం చుట్టూ తిరుగుతుందని పొన్న వెంకట రమణ పేర్కొన్నారు.

## చిదంబరం తెలంగాణ ప్రకటనకు కేసీఆరే కారణం : హరీశ్‌రావు



ఇయ్యాల్టి న్యూస్, సంగారెడ్డి, డిసెంబర్ 11: నాటి కేంద్ర మంత్రి చిదంబరం నుంచి తెలంగాణ ప్రకటన వచ్చిందంటే దానికి కారణం కేసీఆర్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ సత్యాన్ని ఏమార్చాలని కాంగ్రెస్ చూస్తోంది అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఆనాడు రేవంత్ రెడ్డిని తెలంగాణ కోసం రాజీనామా చేయమంటే రాజీనామా చేయలేదు.. చంద్రబాబుని రాజీనామా చేయమంటే తుపాకీ పట్టుకుని వచ్చాడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు గుర్తు చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా గాంధీ పోరాటం వల్ల కాదు బ్రిటీష్ వాళ్లే దయతలిచి స్వాతంత్ర్యం ఇచ్చారు అన్నట్టు రేవంత్ రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణ గురించి సీఎం రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. లేకుంటే నీ రెండు కళ్ళ సిద్ధాంతం గుర్తుకు వస్తుందని హరీశ్‌రావు తెలిపారు. సోనియా గాంధీని బలి దేవత అన్న రేవంత్ రెడ్డినే ఇప్పుడు అదే నోటితో దేవత అంటున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి మేమే తెలంగాణ తెచ్చామని చెబితే అయిపోతోందా. ఎక్కడ అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేదు అని సీఎం రేవంత్ చెప్పారు.

జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు..




**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, డిసెంబర్ 11:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సూచీలు రోజంతా తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. రెండవ రోజుకూ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్,భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లలో కొనుగోళ్లు సూచీలకు మద్దతుగా నిలవగా,రిలయన్స్ ఇండస్ట్రీస్,హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐలో విక్రయాలు సూచీలపై ఒత్తిడి తెచ్చాయి. సెన్సెక్స్ ఉదయం 81,568.39 పాయింట్ల వద్ద ప్రారంభమై, క్రితం ముగింపు 81,510.05పాయింట్లతో పోలిస్తే తక్కువగా ఉండింది. కొన్ని క్షణాల తర్వాత స్వల్ప నష్టాల్లోకి జారిపోయిన సూచీలు,తర్వాత లాభాల్లోకి కదలాడాయి. ఇంట్రాడేలో 81,742.37 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీలు,చివరికి 16 పాయింట్ల లాభంతో 81,526.14వద్ద ముగిశాయి. నిఫ్టీ 31.75 పాయింట్లు లాభంతో 24,641.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.84గా నమోదైంది.



## పూటగ తాగిండు.. నాగుపాముతోనే ఆడుకున్నడు.. సీన్ కట్ చేస్తే..?




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 11:** మందు బాబులం%ొ% మేము మందు బాబులం.. మందేస్తే మాకు మేమే మహారాజులం.. ఈ పాట ఈ మందు బాబుకు సరిగ్గా సూట్ అవుతుందేమో.. దారిన పోయే పామును పట్టుకుని.. మద్యం మత్తులో ఏం చేస్తున్నాడో కూడా తెలియడం లేదు. మద్యం మత్తులో పాముతో చెలగాటమాడాడు ఓ మందుబాబు%ొ% అనంతపురం పట్టణంలోని టీవీ టవర్ వద్ద ఓ మందు బాబు నాగుపాముతో హల్చల్ చేశాడు. మద్యం మత్తులో పాముతో చెలగాటమాడడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. పొదల్లోంచి రోడ్డు దాటుతున్న నాగుపామును ఓ మందు బాబు పట్టుకున్నాడు.. ఆ తర్వాత పాము ముందు కూర్చుని ఆడుకోవడం మొదలుపెట్టాడు. పామును చేత్తో పట్టుకుని ఆడిస్తుంటే.. అది బుసలు కొడుతుంది. అయితే.. మందుబాబుతో పామును చూసినవారు భయంతో పరుగులు తీశారు. అక్కడ ఏం జరుగుతుందో కూడా అర్థం కాని పరిస్థితి ఏర్పడింది..ఫుల్లుగా తాగి ఉండటంతో.. నషా బాగా ఎక్కి.. పాముతో చాలా సేపు చెలగాటమాడాడు. పామును వదిలేయమని దగ్గరకొచ్చిన వారిని.. పాముతో కాటేయిస్తానంటూ బెదిరించాడు. రోడ్డుపై దాదాపు అరగంట పాటు మందుబాబు పాముతో చేసిన విన్యాసాలతో చుట్టుపక్కల ఉన్న వారు భయం తో పరుగులు తీశారు.. పాముకు ఎక్కడ కోపం వచ్చి మందుబాబును కాటేస్తుందోనని.. పామును వదిలేయమని స్థానికులు గట్టిగా మందలించారు. దీంతో చివరకు మందుబాబు పామును వదిలేసాడు. పాము ఏ మూడ్ లో ఉందో తెలియదు గానీ%ొ% మందుబాబు బచాయించాడు%ొ% లేకుంటే జర్రుంటే కాటేసేదని స్థానికులు తెలిపారు.

## కోతికి గ్రాండ్‌గా అంత్యక్రియలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న వానరాలు.!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 11:** ప్రమాదవశాత్తు ఓ కోతి ఇటీవలే మృతి చెందితే ఆ గ్రామస్తులంతా కలిసి ఆ కోతిని స్మశానానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. తాజాగా వికారాబాద్ జిల్లాలో మరో వానరం మృతి చెందింది. ఈ వానరానికి కూడా గ్రామస్తులంతా అదే పద్ధతిలో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. ఇక్కడ విశేషమేంటంటే.. ఈ వానరం అంతిమ యాత్రలో పెద్దసంఖ్యలో కోతులు పాల్గొన్నాయి. వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో అస్వస్థతకు గురై ఒక కోతి మరణించడంతో గ్రామంలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది ఆ వానరానికి అంతిమయాత్రను ఘనంగా నిర్వహించారు. ఆ వానరం అంతిమయాత్రలో గ్రామస్తులే కాదు, తోటి వానర సైన్యం కూడా పాల్గొంది. అంతిమయాత్ర తుది వరకు యాత్రలో పాల్గొని అంతిమ సంస్కారం పూర్తయ్యేవరకు అక్కడే ఉన్నాయి. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కోతి అంతమయాత్రలో పాల్గొన్న వానరసైన్యాన్ని చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. పశుపక్ష్యాదులు సైతం అనుబంధాలకు అతీతం కాదని చర్చించుకున్నారు.

## నేనో స్టుపిడ్‌ని.. డొనాల్డ్ ట్రంప్‌లా చేసి ఉండాల్సింది..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 11:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరికొన్ని రోజుల్లో పదవి నుంచి దిగిపోనున్నారు. ఈ క్రమంలో తన అధ్యక్ష పదవీ కాలంలో అమలు చేసిన ఆర్థిక విధాలను గురించి బైడెన్ మాట్లాడుతూ.. 2020లో కరోనా మహమ్మారి విజృంభణ స్టార్టింగ్ లో బాధితులకు అందజేసిన రిలీఫ్ చెక్స్‌పై డొనాల్డ్ ట్రంప్ తన పేరు రాసుకుని మంచి పేరును సంపాదించుకున్నాడని ఆయన తెలిపారు. కానీ, ఆ మరుసటి ఏడాది అధ్యక్ష పదవి చేపట్టిన.. ట్రంప్ లాగా నేను చేయలేకపోయానని చెప్పుకొచ్చార్ను. తానో 'స్టుపిడ్' అని అంటూ అతడు విచారం వ్యక్తం చేశారు. మరోవైపు అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఆధునిక చరిత్రలో బలమైన ఆర్థిక వ్యవస్థను అందుకుంటారని చెప్పుకొచ్చారు. ఆయన శ్వేతసౌధానికి వచ్చిన తర్వాత డెమోక్రట్లు విధానపరమైన ఆలోచనలను కొనసాగించేందుకు ట్రై చేయాలని జో బైడెన్ సవాల్ విసిరారు. కాగా, విదేశీ దిగుమతులపై పన్నులు విధిస్తానని డొనాల్డ్ ట్రంప్ చెప్పడాన్ని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తప్పుబట్టారు. ఆర్థిక వ్యవస్థ, విద్యా విధానం, పౌర హక్కులు, వలసలకు సంబంధించిన అంశాలపై ట్రంప్ మద్దతుదారులు ముందుకు తెస్తున్న ప్రాజెక్ట్-2025ను ప్రెసిడెంట్ ఖండించారు.

## బీజేపీ నేతను మోసగించిన నవ వధువు.. లక్షల డబ్బుతో పరార్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 11:** బీజేపీ నేతను నవ వధువు మోసగించింది. అతడిని పెళ్లాడిన ఆమె లక్షల డబ్బుతో పారిపోయింది. ఆ మహిళకు మరో భర్త కూడా ఉన్నట్లు ఆ బీజేపీ నేత ఆరోపించాడు. మాయమైన నవ వధువుపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బీహార్‌లోని కిషన్‌గంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ధరమ్‌గంజ్ గ్రామానికి చెందిన బీజేపీ యువమోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి రాకేష్ గుప్తాకు ఇటీవల ఇషికా అనే మహిళతో పెళ్లి జరిగింది. గుడిలో పెళ్లి చేసుకున్న ఈ జంట ఆ తర్వాత ఘనంగా రిసెప్షన్ ఏర్పాటు చేశారు. అయితే బెంగాల్‌లోని తన ఊరికి వెళ్లిన నవ వధువు ఆ తర్వాత మాయమైంది. కాగా, కొత్తగా పెళ్లైన తన భార్య ఇషికాను రాత్రివేళ తన ఇంట్లో అత్తమామలు ఉంచలేదని రాకేష్ గుప్తా ఆరోపించాడు. వారి కోసం ఆ మహిళ పదేపదే డబ్బు అడిగిందని తెలిపాడు. ఒక స్థలం, రూ.30 లక్షలకు పైగా నగదు ఇచ్చినట్లు చెప్పాడు. ఆ డబ్బుతో ఆమె పారిపోవడానికి అత్తమామలు సహరించారని ఆరోపించాడు. తమ కుమార్తెను డాక్టర్ వద్దకు తీసుకెళ్లేందుకు పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురికి పిలిచారని, అక్కడకు వెళ్లిన ఆమె కనిపించకుండా పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తొమ్మిది నెలల కిందట బెంగాల్‌లోని కంకిలో మరో వ్యక్తిని పెళ్లాడిన ఆమె అతడిని కూడా మోసం చేసిందని ఆరోపించాడు. దీనికి సంబంధించిన ఫొటోను బయటపెట్టాడు.

## భర్త అప్పు తీర్చేందుకు నెల రోజుల బిడ్డను అమ్మేసిన తల్లి.. ఎక్కడంటే?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 11:** కర్ణాటకలోని రామ్ నగర్‌లో ఓ విచిత్రమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇక్కడ నవజాత శిశువును విక్రయించిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు. 40 ఏళ్ల మహిళ తన 30 రోజుల నవజాత శిశువును రూ. 1.5 లక్షలకు విక్రయించింది. తన కొడుకు కనిపించడం లేదని, భార్యపై అనుమానం ఉందని మహిళ భర్త ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. భర్త అప్పు తీర్చేందుకే బిడ్డను భార్య అమ్మేసిందని చెబుతున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. భార్యాభర్తలిద్దరూ దినసరి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఐదుగురు పిల్లలు ఉన్నారు. ఇప్పటికే ఈ దంపతులు రూ.3 లక్షలకు పైగా అప్పులు చేశారు. ఎలాగైన అప్పులు తీర్చాలని ఆ భార్య తన బిడ్డను బెంగళూరుకు చెందిన మరో మహిళకు విక్రయించింది. భర్త కథనం ప్రకారం.. డిసెంబరు 5న సాయంత్రం పని ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చేసరికి బాబు కనిపించకుండా పోయాడు. శిశువుకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, బంధువుతో పాటు వైద్యుని వద్దకు పంపించినట్లు భార్య తెలియజేసింది. ఇది నమ్మి రాత్రి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించాడు. మరుసటి రోజు ఉదయం తిరిగి వచ్చేసరికి బాబు జాడ కనిపించలేదు. భార్య మునుపటిలా అదే వివరణ ఇచ్చింది. దీంతో భర్తకు అనుమానం పెరిగింది. డాక్టర్ లేదా బంధువు కాంటాక్ట్ నంబర్ అడగగా, ఆమె ఇవ్వడానికి నిరాకరించింది. వారి



మధ్య వాగ్వాదం జరిగి భర్త తలపై గాయమైంది. డిసెంబర్ 7న భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మహిళా పోలీసు బృందం ఆమెను విచారించగా, బిడ్డ తన బంధువు వద్ద ఉందని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. అయితే క్షుణ్ణంగా విచారించిన తర్వాత ఆమె బిడ్డను రూ. 1.5 లక్షలకు విక్రయించినట్లు అంగీకరించింది. పోలీసులు వెంటనే బెంగళూరు వెళ్లి చిన్నారిని స్వాధీనం చేసుకున్నారు. చిన్నారిని రక్షించి మండ్యలోని చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌కు తరలించి.. తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.

## 2031 నాటికి అణుశక్తి సామర్థ్యం 3 రెట్లు పెంపు: కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్




**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 11:** గడిచిన పదేళ్లలో భారత అణుశక్తి సామర్థ్యం రెండింతలు అయినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. బుధవారం లోక్‌సభలో ఆయన మాట్లాడారు. పదేళ్లలో 4780 మెగావాట్ల నుంచి 8081 మెగావాట్లకు అటాక్ పవర్ కెపాసిటీ పెరిగినట్లు చెప్పారు. అణుశక్తి శాఖ, అంతరిక్ష శాఖలకు చెందిన మంత్రి జితేంద్ర మాట్లాడుతూ.. 2014 నుంచి అటామిక్ పవర్ రంగంలో భారత్ కీలక మార్పులు చూసిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్ధాల్లో సాధించినట్లు మంత్రి తెలిపారు. ఇక 2031-32 నాటికి అణుశక్తి ఉత్పాదక సామర్థ్యం 22,480 మెగావాట్లకు పెరగనున్నట్లు జితేంద్ర అంచనా వేశారు. ఇది సాంకేతిక నిపుణత్వమే కాకుండా, దీనికి రాజకీయ కాంక్ష కూడా తోడైనట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం 50 శాతం విద్యుత్తును స్థానిక రాష్ట్రాలకు, 35 శాతం పక్క రాష్ట్రాలకు, 15శాతం జాతీయ గ్రిడ్‌కు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో ఈ ఫార్ములా అమలు చేస్తున్నట్లు చెప్పారు. కూడంకుళం, కల్పక్కం పవర్ జనరేటర్ యూనిట్లు 2014 తర్వాత భారీ స్థాయిలో అణుశక్తిని ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. అటామిక్ ఎనర్జీని చాలా శాంతియుగా, ఆవిష్కృత పద్ధతుల్లో వినియోగిస్తున్నట్లు చెప్పారు. దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు చెప్పారు. యురేనియంపై ఆధారపడడం తగ్గించేందుకు భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు.

## వినూత్న నిరసన.. రాజ్‌నాథ్ సింగ్‌కు గులాబీ, జాతీయ జెండా ఇచ్చిన రాహుల్ గాంధీ

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, డిసెంబర్ 11:** అమెరికా బిలియనీర్ జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలు, అదానీ అవినీతి అంశాలు పార్లమెంట్‌ను కుదిపేస్తున్నాయి. సోరోస్ అంశంపై కాంగ్రెస్‌ను అధికార పార్టీ ఎంపీలు ప్రశ్నిస్తుండగా.. అదానీ వ్యవహారంపై బీజేపీని విపక్ష కూటమి ఎంపీలు నిలదీస్తున్నారు. దీంతో సమావేశాలు అట్టుడుకుతున్నాయి.

అదానీ అంశంపై కాంగ్రెస్ ఎంపీలు బుధవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పార్లమెంట్ ఆవరణలో గులాబీలు, జాతీయ జెండాలను అందించారు. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా ఇండియా కూటమి ఎంపీలంతా పార్లమెంట్ ఆవరణలో నిల్చొని.. సమావేశాలకు హాజరైన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులకు వీటిని అందించారు.

అదే సమయంలో వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కు కూడా రాహుల్ గులాబీని, జాతీయజెండాను ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.



ఈ-పేపర్ తెలుగు డైలీ
ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
గురువారం 12 -12-2024

‘చూసి ముర్వాలె’



# నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో ఊరట




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 11:** నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో ఊరట లభించింది. మోహన్‌బాబుకు పోలీసులు జారీ చేసిన నోటీసులపై హైకోర్టు స్టే విధించింది. పోలీసుల నోటీసులపై స్టే కోరుతూ మోహన్‌బాబు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 24వ తేదీ వరకు పోలీసుల ముందు హాజరుకు కోర్టు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. ప్రస్తుతం మోహన్‌బాబు గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక మోహన్‌బాబుపై నమోదైన కేసులను కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది వివరించారు. పరస్పర ఫిర్యాదులపై కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. జర్నలిస్టుపై దాడి కేసులో మరో క్రిమినల్ కేసు నమోదైందన్నారు. నోటీసులు అందుకున్న మనోజ్ ఇవాళ విచారణకు వచ్చారు. మోహన్‌బాబు ఇంటి వద్ద పోలీసు గస్తీ ఏర్పాటు చేయాలని ఆయన న్యాయవాది కోర్టుకు విన్నవించారు. మోహన్‌బాబు ఇంటి వద్ద నిరంతరం పోలీసు గస్తీ ఏర్పాటు సాధ్యం కాదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. రెండు గంటలకు ఒకసారి పోలీసులు చూసి వస్తున్నారని పేర్కొన్నారు. దీంతో కోర్టు ఏకీభవించింది. తదుపరి విచారణ వరకు పరిస్థితిని పర్యవేక్షించాలని హైకోర్టు ఆదేశించింది.

# రకుల్ స్టన్నింగ్ లుక్ .. ఆ పార్ట్‌ని అలా కవర్ చేస్తూ




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 11:** సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

# మంచు ఫ్యామిలీలో గొడవలు.. మంచు లక్ష్మీ ఇన్‌స్టా పోస్ట్ వైరల్..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 11:** మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవ టాలీవుడ్‌తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఇక మంగళవారం రాత్రి చాలా పరిణామాలు చోటు చేసుకున్నాయి. మనోజ్‌ను ఇంట్లోకి రానివ్వకుండా గేటు వద్దే సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో మనోజ్ బలవంతంగా గేటు తెరిచి లోపలికి వెళ్లగా కొద్ది సేపటిలోనే చిరిగిన చొక్కాతో ఆయన బయటకు వచ్చారు. ఈ సమయంలో ఘటను కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా సిబ్బంది పై మోహన్ బాబు దాడి చేశారు. ఈ ఘటనలో ఓ మీడియా ప్రతినిధికి గాయాలు అయినట్లు తెలుస్తోంది. దీనిపై మోహన్‌బాబు పై కేసు నమోదైంది. మరోవైపు మోహన్ బాబు గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చేరారు. ఇలా మంచు ఫ్యామిలీలో ఎన్నో ఘటనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం అందరి దృష్టి ఒక్కరిపైనే పడింది. మంచు ఫ్యామిలీలో ఇంత జరుగుతుంటే మోహన్ బాబు కూతురు మంచు లక్ష్మీ ఎక్కడ అనే ప్రశ్నలు మొదలు అయ్యాయి. జరుగుతున్న పరిణామాల పై ఆమె ఎలా స్పందిస్తుందని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా.. సోమవారం జల్‌పల్లిలోని మోహన్ బాబు నివాసానికి మంచు లక్ష్మీ వచ్చి.. తండ్రితో మాట్లాడి వెళ్లినట్లు తెలుస్తోంది. కాగా.. మంచు ఫ్యామిలీలో జరుగుతున్న ఘటనలపై మంచు లక్ష్మీ మాత్రం ఇంత వరకు స్పందించలేదు. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో కూతురి వీడియోను పోస్ట్ చేసి పీస్ అంటూ మాత్రమే రాసుకొచ్చింది. మంచు లక్ష్మీ తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. తండ్రీ, అన్నదమ్ముల మధ్య ఇంత జరుగుతుంటే వారి మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేయకుండా ఇన్‌స్టాపోస్టలతో బీజీగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్తిలో తనకు రావాల్సింది తీసుకుని ముంబైలో సెటిల్ అయిందని, అందుకనే గొడవలపై స్పందించడం లేదనే రూమర్లు వినిపిస్తున్నాయి.

# పెళ్లికి సిద్ధమైన సమంత.. 2025లో ప్రేమించే భాగస్వామి అంటూ పోస్ట్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 11:** స్టార్ నటి సమంత తో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతవారం శోభితతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో సమంత సైతం మరో పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సామ్ షేర్ చేసిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. 2025లో నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని, పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఆ పోస్ట్‌లో ఉంది. వృషభ, కన్య, మకర రాశి వారు 2025లో వీటిని పొందే అవకాశం ఎక్కువగా ఉంది అంటూ సామ్ ఓ పోస్ట్ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని సామ్ షేర్ చేసిన జాబితాలో ఉంది. అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారట. పిల్లల్ని కూడా పొందుతారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట. ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు సామ్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.

# సెక్సీ డ్రెస్లో మత్తెక్కిస్తూ... మౌనీ రాయ్ లేటెస్ట్ పిక్స్ వైరల్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 11:** బాలీవుడ్ బ్యూటీ మౌనీ రాయ్ తన అందాలతో సోషల్ మీడియాను హీటెక్కిస్తోంది. కొత్త కొత్త ఫొటోషూట్స్‌తో పొరగళ్లను మతులు పొగొడుతోంది. తాజాగా సెక్సీ డ్రెస్ లో అందాల అరబోసిన పిక్స్ షేర్ చేసింది. మీరు ఓ లుక్కేయండి.

# ఇంత అందమా.. బోల్డ్ బ్యూటీ అవనీత్ కౌర్.. అదిరిపోయే లేటెస్ట్ ఫోటోస్!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 11:** టీవీ తెర నుంచీ వెండి తెరకు పరిచయమైన వారిలో అవనీత్ కౌర్ ప్రత్యేకమైనది. డాన్స్ ఇండియా డాన్స్ ద్వారా కెరీర్ ప్రారంభించిన కౌర్... 2014లో మర్దానీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై అడుగుపెట్టింది. ప్రస్తుతం రకరకాల ప్రాజెక్టులతో బీజీగా ఉంది. తాజాగా ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

# ఎక్కడ చూసిన కీర్తి సురేష్ యమాగా ట్రెండ్.! పెళ్లి, బాలీవుడ్ డెబ్యూ..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 11:** కీర్తి సురేష్ పేరు ఇప్పుడు నెట్టింట్లో యమాగా ట్రెండ్ అవుతోంది. బోల్డ్ వెస్ట్‌తో హాట్ బ్లాక్ చీరలో సెక్సీ ఫ్యూజన్ లుక్‌లో కీర్తి సురేష్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.
**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com